గెలిపించండి.. సమస్యలు పరిష్కరిస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి
- 'మల్కాజిగిరి'లో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం
- ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి

మల్కాజిగిరి, నవంబర్ 22: ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని మల్కాజిగిరి పార్టీ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరిలో ద్విచక్రవాహనాల మెకానిక్స్ అసోసియేషన్, బూత్ స్థాయి నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల సమావేశాల్లో ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌లతో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం అల్వాల్, మల్కాజిగిరి సర్కిళ్ల పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించి.. కారు గుర్తుకు ఓటువేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలోని మెకానిక్స్, డ్రైవర్స్, ఆటో డ్రైవర్స్ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం చెల్లించే ఆటో ఫిట్‌నెస్ చార్జీలను మాఫీ చేస్తామని అన్నారు. ప్రజలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు అందచేయాలని అన్నారు. మల్కాజిగిరిలో గెలుపు తథ్యమని అన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు నెలనెలా పెన్షన్‌లు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, హుడా మాజీ డైరెక్టర్ వీరేశం యాదవ్, నాయకులు బద్దం పరశురాంరెడ్డి, అమీనుద్దీన్, గౌలికర్ రవీందర్, ఖలీల్ చిన్న యాదవ్, సైయ్యద్ మోసిన్, ప్రభాకర్ , తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి డివిజన్‌లోని సరికొండ నర్సింహారెడ్డి హాల్‌లో ద్విచక్ర వాహనాల మెకానిక్స్ అసోసియేషన్ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరిలో జరిగిన బూత్ స్థాయి నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్

వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మహిళకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేసి ఓటు వేయమని కోరుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి సర్కిల్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేడు మంత్రి కేటీఆర్ రోడ్ షో..

మల్కాజిగిరి, నవంబర్ 22: మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటించనున్నారు. గురువారం సాయంత్రం 6.30గంటలకు మౌలాలి, మల్కాజిగిరి, ఆనంద్‌బాగ్, నేరేడ్‌మెట్, అల్వాల్ చౌరస్తా, ఓల్డ్ అల్వాల్ వరకు రోడ్ షో ఉంటుంది. మౌలాలి, ఓల్డ్ అల్వాల్ ఐజీ చౌరస్తాలలో ఆత్మీయ సమావేశం ఉంటుందని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు.

బీఆర్ఎస్ విజయం కోసం కృషి చేద్దాం..

మల్కాజిగిరిలో జరిగిన నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

మల్కాజిగిరి, నవంబర్ 22: ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం అందరం కృషి చేద్దామని మల్కాజిగిరి నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం మల్కాజిగిరిలో జరిగిన బూత్ స్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలోని అన్నింటిని అమలుపరుస్తామని అన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఏడు రోజులు అప్రమత్తంగా ఉండాలని, ఇంటింటికి ప్రచారం వేగవంతం చేయాలని అన్నారు. ఓటర్లు తప్పకుండా ఓటు వేసేమాదిరిగా ప్రోత్సహించాలని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి, అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో ఇంటింటికి మ్యానిఫెస్టోను పంచుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న మర్రి మమతారెడ్డి, కార్పొరేటర్ మీన

సీఎం కేసీఆర్‌తోనే ప్రజలకు సంపూర్ణ భరోసా..

నేరేడ్‌మెట్, నవంబర్ 22: ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే మల్కాజిగిరి నియోజకవర్గానికి సంపూర్ణ భరోసా అని బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి సతీమణి మర్రి మమతా రెడ్డి అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్, వినాయకగన్‌లలో కారుగుర్తుకు ఓటు వేయాలని స్థానిక కార్పొరేటర్ మీనతో కలిసి ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, నియోజకరవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేశారని, కాలనీల సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని అన్నారు. నియోజవర్గంలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేశారని అన్నారు. ఈనెల 30న ప్రతి ఒక్కరూ కారుగుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.

నేరేడ్‌మెట్‌లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను పంచుతూ ప్రచారం చేస్తున్న బోనగిరి సురేశ్‌యాదవ్, తదితరులు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి

నేరేడ్‌మెట్ బూత్‌స్థాయి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, నవంబర్ 22: తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ మళ్లీ రావాలని మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం జీకేకాలనీలోని సరస్వతి ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ప్రజా సమస్యలపై అవగాహన కలిగి వాటిని పరిష్కరించే సత్తా ఉన్న నాయకులను గుర్తించాలని, మాయమాటలు చెబుతున్న ప్రతిపక్షాలను నమ్మొద్దని సూచించారు. ప్రతి కార్యకర్త కేసీఆర్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, స్థానిక కార్పొరేటర్ మీన, ఇన్‌చార్జి కల్వకుంట్ల వంశీ,మాజీ కార్పొరేటర్ శ్రీదేవి హన్మంతరావు, శ్రీధర్, జీవకన్, కరంచంద్, వీరేశం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిరిలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యం

అల్వాల్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి

మల్కాజిగిరి, అల్వాల్, నవంబర్ 22: బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, సునీతారాము యాదవ్ అన్నారు. బుధవారం అల్వాల్, వెంకటాపురం, గౌతం నగర్ డివిజన్‌లలో ఇంటింటికి ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్‌తో కలిసి వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్ రెడ్డి, శేఖర్‌గౌడ్, బాబుగౌడ్, మధు, హరీష్, మహేందర్, పుదారి రాజేష్ కన్న, సయ్యద్ మోసిన్, సంతోష్, నిర్మలారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం డివిజన్‌లో ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

గౌతంనగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సునీతారాము యాదవ్